కార్యక్రమంలో పాల్గొన్న జీడిమెట్ల సీఐ మల్లేశ్

ఎంఎల్ ఆర్ఐటీ కళాశాలలో.. గైడ్ టు హెల్త్ అండ్ సైబర్ డిఫెన్స్‌పై అవగాహన

దుండిగల్, నవంబర్ 27: దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో గైడ్ టు హెల్త్ అండ్ సైబర్ డిఫెన్స్‌పై కళాశాలలోని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లేశ్ మాట్లాడుతూ.. రోజు రోజుకి ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫిట్టీ కోచింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెంట్ న్యూట్రిషనిస్ట్ కొలిపాక సౌమ్య మాట్లాడుతూ.. ఆడపిల్లలకు అండగా ఉన్న చట్టాలపై అవగాహణ కల్పించడంతో పాటు యువతుల కోసం కొన్ని ఆరోగ్య, డైట్ టిప్స్‌ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.కే.శ్రీనివాసరావు, డీన్ డా.రాధికాదేవి, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు డా.ఏ.బలరాం, డా.కే.సాయిప్రసాద్, డా.ఎస్‌వీ.రాజశేఖర్‌రెడ్డి, డా.సుభాషిణి, డా.ఎం.చిరంజీవి, కో-ఆర్డినేటర్ వేదవిద్యతో పాటు సుమారు 800మంది విద్యార్థులు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు

మదర్సాలో మైనార్టీలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహ యాదవ్

సొంత నిధులతో సోలార్ పవర్ ప్లాంట్

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, నవంబర్ 27: మదర్సాలో విద్యార్థులు, మౌల్‌సాబ్‌ల సౌలభ్యం కోసం సోలార్ పవర్ ప్లాంట్‌ను సొంత నిధులతో ఏర్పాటు చేసినట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట బడీ మసీద్ మదర్సాలో రూ.26లక్షల నిధులతో ఏర్పాటు చేయించిన సోలార్ పవర్ ప్లాంట్‌ను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనార్టీలు వారికి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓల్డ్‌బోయిన్‌పల్లి మదర్సాలో 400 మంది విద్యార్థులు, మౌల్‌సాబ్‌లు విద్యుత్ బిల్లులు చెల్లించే ఇబ్బందులు కలుగకుండ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి విశేష సేవలందిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.26లక్షలు సొంతనిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మౌలానా ఖలీద్, మౌలానా సాబీర్, మార్గుబ్ ఆలం, నరేందర్‌గౌడ్, కర్రె జగంయ్య, గౌసుద్దీన్, ఇర్ఫాన్, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, ఖదీర్, మెహరాజ్, బాబా కబీర్, విజయ హరినాథ్, షేక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు దంపతుల పూజలు

మెదక్ జిల్లా నర్సాపూర్ చాకరి మెట్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్తికమాసం సందర్భంగా ఆలయంలోని ఆంజనేయస్వామిని దర్శించుకుని... అభిషేక అర్చన పూజలు చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆంజనేయస్వామిని పూజినట్లు తెలిపారు. – *కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 27*



వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, నవంబర్ 27: గాజులరామారం డివిజన్, కైసర్‌నగర్‌లో కిశోర్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వొకేట్ కమలాకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీంఖాన్, నాయకులు మూసాఖాన్, ఇమ్రాన్‌బేగ్, వాహిద్, సాయిబాబా, ఆసిఫ్, అజయ్‌గుప్తా, శివ కుమార్, నారాయణ్, బాబీ చౌదరి, చిన్నా చౌదరి, శాకీర్, మక్సూద్‌అలీ, శ్రావణ్, జునైద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్ ఫెడరేషన్‌కు ఎంపిక

మియాపూర్ డివిజన్‌కు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి మహంకాళి ఆదిత్య మౌర్య నోయిడాలో డిసెంబర్ 15 వరకు జరుగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు ఎంపికయ్యాడు. ఈనెల 22, 23, 24 తేదీల్లో నగరంలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాడు. కాగా విద్యార్థి మౌర్యను కోచ్ హరీశ్, కార్తీక్ సహా కళాశాల యాజమాన్యం అభినందించారు.

– *మియాపూర్, నవంబర్ 27*

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్, నవంబర్ 27: చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో పలు ఫీడర్‌లో తాత్కాలికంగా విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఎల్కట్రికల్ ఏఈ డీప్తీ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆదిత్యానగర్ ఇంపీరియల్ హైట్స్ 11 కేవీ ఫీడర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11 మైత్రి నగర్ ఫీడర్ పరిధిలోని ఆదిత్యా ఇంపీరియల్ హైట్స్ అపార్మ్‌మెంట్స్, వినాయక నగర్, మైత్రి నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

జగద్గిరిగుట్ట: చింతల్ సబ్‌స్టేసన్ పరిధిలోని గాంధీనగర్, చింతల్ పాత ఫీడర్ పరిధిలో ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల వరకు చింతల్, రంగానగర్, చంద్రానగర్, శివనగర్, సాయికాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాధాకిషన్‌రెడ్డి తెలిపారు.

వృద్ధుడు అదృశ్యం

పెంటయ్య (ఫైల్)

దుండిగల్, నవంబర్ 27: చికిత్స కోసం వైద్యశాలకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డీ,పోచంపల్లిలోని 60 గజాలు(మాధవరావుకాలనీ)కి చెందిన గుండారం పెంటయ్య(74) చికిత్స కోసమని దుండిగల్‌లోని ఓ వైద్యశాలకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి ఉదయం 7 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో పెంటయ్య కోడలు రేఖ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 27 : ఓయూ దూర విద్యా కేంద్రమైన ప్రొ. జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే పీజీ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ కోర్సు పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ తెలిపారు. ఈ కోర్సు మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుంతో వచ్చే నెల 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30వ లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. బీసీఏ (సీబీసీఎస్), బీ ఫార్మసీ (పీసీఐ) ఏడో సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫ లితాలను విడుదల చేసినట్లు చెప్పారు. వాటిని వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

కేపీహెచ్‌బీ కాలనీలో ట్రంక్ సీవరేజ్ పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, జీఎం ప్రభాకర్‌రావు తదితరులు

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 27: కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో ఎస్‌టీపీ ప్లాంట్‌కు అనుసంధానంగా నిర్మిస్తున్న ట్రంక్ సీవరేజ్ పైపులైన్ పనులను కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, జలమండలి జీఎం ప్రభాకర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు పైపులైన్ పనులు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీలాపార్కు ఫ్రైడ్ నుంచి.. గోపాల్‌నగర్, గోకుల్‌ప్లాట్స్ ప్రాంతాల మీదుగా డ్రైనేజీ, వర్షంనీరు కేపీహెచ్‌బీ కాలనీలోని ముళ్లకత్వ చెరువుకు చెరుకునేదని, తద్వారా చెరువు మురుగునీరుతో కలుషితం అయ్యేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ముళ్లకత్వ చెరువు వద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని(ఎస్‌టీపీ)ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి అనుసంధానంగా పైపులైన్ చేపట్టడం జరుగుతుందని, ఈ పనులన్నీ పూర్తయితే చెరువులో స్వచ్ఛమైన నీరు చేరుతుందన్నారు. కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన పైపులైన్ పనులను త్వరగా పూర్తిచేయాలని, ఆగిపోయిన అభివృద్ధి పనలను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జలమండలి జీఎం ప్రభాకర్‌రావు, ఏజీఎం షంశీర్, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, టీఎస్ ట్రాన్స్‌కో సిబ్బంది శ్రీనివాస్, జీహెచ్ఎంసీ డీఈ శ్రీదేవి, ఏఈ సాయిప్రసాద్ స్థానిక నేతలు ఉన్నారు.

భరత్‌నగర్‌కాలనీలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

భరత్‌నగర్‌లో సమస్యల పరిష్కారం కోసం పర్యటిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, నవంబర్ 27: భరత్‌నగర్ కాలనీలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. బుధవారం భరత్‌నగర్‌కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భరత్‌నగర్‌కాలనీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. పారిశుధ్య కార్మికులు రోడ్లను విధిగా శుభ్రం చేయాలని సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎల్ఐజీలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు అతి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, విజయ్‌కుమార్, వేణు, సాంబశివారెడ్డి, సోమయ్య, ఉమావతిగౌడ్, జ్యోతిగౌడ్, శ్రీను, మాధవరెడ్డి పాల్గొన్నారు.

బాలుర ప్రత్యేక సదనంలో స్టెమ్‌ల్యాబ్, మల్టీపర్పస్ కోర్ట్ ప్రారంభం

దుండిగల్, నవంబర్ 27: గాజులరామారంలోని ప్రభుత్వ ప్రత్యేక బాలుర గృహం(జువైనల్‌హోం)లో స్టెమ్‌ల్యాబ్, మల్టీపర్పస్ కోర్ట్‌ను బుధవారం ప్రారంభించారు. యంగిస్థాన్ ఫౌండేషన్, బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ సీఎస్ఆర్ నిధులతో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జువైనల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్టీట్ చిల్డ్రన్, తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ (టీ-ఎస్ఐజీ) సహకారంతో ఈ స్టెమ్‌ల్యాబ్, మల్టీపర్పస్ కోర్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. విభిన్న కారణాలతో జువైనల్ హోమ్స్‌లో చేరిన పిల్లల ఉత్తమ భవిష్యత్తు కోసం వారికి సహకారం అందించడం కోసం ఈ వేదికను రూపొందించినట్లు తెలిపారు. ఇందులో స్పోర్ట్స్, థియేటర్ వంటి వినోద కార్యకలాపాలతో పాటు ఫొటోగ్రఫీ, ప్రొఫెషనల్ హెయిర్ కటింగ్, కౌన్సెలింగ్, హాస్పిటాలిటీ, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు, టెక్నాలజీ తదితర అంశాల్లో వృత్తిపరమైన శిక్షణను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కోడింగ్, ఫొటోగ్రఫీ, ప్రొఫెషనల్ హెయిర్ కటింగ్ తదితర కోర్సులను పూర్తిచేసిన పిల్లలందరికీ ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేశ్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్‌స్టాప్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మీర్జా రజా అలీ బేగ్, బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్, సెంటర్ హెడ్ అమ్జద్ ఖాన్ పటాన్ తదితరులు పాల్గొన్నారు.



గాజులరామారంలోని బాలుర ప్రత్యేక సదనంలో జువైనల్ స్టెమ్‌ల్యాబ్, మల్టీపర్పస్ కోర్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అతిథులు

రెయిన్‌బో విస్తాస్ రాక్ గార్డెన్ నుంచి కార్తికమాస వనభోజనాలకు తరలివెళుతున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

సందడిగా కార్తికమాస వన భోజనాలు..

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 27: రెయిన్‌బో విస్తాస్ రాక్ గార్డెన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజన వేడుకలు సందడిగా సాగాయి. రెయిన్‌బో విస్తాస్ రాక్ గార్డెన్‌లో నివసిస్తున్న సీనియర్ సిటిజన్స్ పిల్లలు విదేశాల్లో స్థిరపడగా... ఇక్కడ ఒంటరిగా జీవిస్తున్న సీనియర్ సిటిజన్‌లు అసోసియేషన్ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయింది. ఈ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నాలుగు నెలలకు ఒకరోజు విహారయాత్రలకు వెల్లడం, సభ్యుల జన్మదిన వేడుకలకు కలిసి మెలిసి జరుపుకోవడం, వైద్యశిబిరాలను నిర్వహించడం జరుగుతుంది. అన్ని మతాల పండుగలకు కలిసి మెలిసి జరుపుకోవడం, పౌరానికి నాటకాలు, ఆటపాటలతో సందడి చేస్తుంటారు. కాగా... బుధవారం జరిగిన వనభోజన వేడుకల్లో సీనియర్ సిటిజన్స్ బంధుమిత్రులతో కలిసి సహపంక్తి భోజనం చేసి... ఆటపాటలతో సందడి చేశారు. సీనియర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలకు రెయిన్‌బో విస్తాస్ రాక్ గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మధుసూదన్‌రెడ్డి సహాయ సహకారాలను అందించడం జరుగుతుంది. ఈ వేడుకల్లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్‌కుమార్, వెంకటరత్నం, రంగారావు, టీఎస్.రెడ్డి, చంద్రయ్య, కే.ఇంద్రారెడ్డి, గురునాథరెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజనేయులు, గుప్తా, అశ్వత్, నారాయణ, శివనాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

మాకు అనుకూలంగా పనిచేయండి

● అధికారులపై కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లు ● అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు

దుండిగల్, నవంబర్ 27: మున్సిపల్ అధికారులను అధికారపార్టీ నేతలు ఒత్తిళ్లకు గురిచేస్తున్నారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. ముఖ్యంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికాలను కొందరు అధికార పార్టీ నేతలు తమకు అనుకూలంగా పనిచేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణగా ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీ కంటే ముందు పనిచేసిన సౌజన్య కేవలం నెలరోజులు మాత్రమే ఇక్కడ పనిచేసి ధీర్ఘకాలిక సెలవుపై వెళ్లడాన్ని పేర్కొంటున్నారు. అయితే పలువురు అధికార పార్టీ నేతలు ఆమెపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడంతోనే ఇక్కడ పనిచేయడం ఇష్టం లేక వెళ్లిపోయిందనే విమర్శలు లేకపోలేదు. ప్రధానంగా మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే టౌన్‌ప్లానింగ్ విభాగంపై నేతలు కన్నువేసినట్లు తెలుస్తున్నది. కొందరు అక్రమ నిర్మాణదారులకు వెన్నుదన్నుగా నిలుస్తూ.. మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండికొడుతున్నట్లు తెలుస్తుంది. కార్పొరేషన్ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకున్నా ఏమీ కాదని, ఏ అధికారి వచ్చినా తాను చూసుకుంటానని నమ్మబలుకుతూ అందినకాడికి దండుకుంటున్నాడనే ఆరోపణల నేపథ్యంలో బుధవారం జరిగిన ఘటన అందుకు నిదర్శణంగా నిలుస్తుంది. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని జీపీఆర్ లే అవుట్‌లో ఓ నిర్మాణదారుడు సుమారు 400 గజాల స్థలంలో బహూళ అంతస్తుల భవనం నిర్మించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ జీ+3 వరకు అనుమతులు తీసుకుని ఏకంగా జీ+6 అంతస్తులు నిర్మించాడు. దీనిపై 'నిజాంపేట్‌లో యథేచ్ఛగా అక్రమనిర్మాణాలు' పేరిట నమస్తే తెలంగాణలో సోమవారం ఓ కథనం ప్రచురితమైంది. దీంతో బుధవారం మున్సిపల్ అధికారులు సంబంధిత భవనం వద్దకు వెళ్లి చర్యలకు ఉపక్రమించగా సదరు నిర్మాణదారుడు అధికార పార్టీ యువనేత, తద్వారా నియోజకవర్గం స్థాయి నాయకుడితో ఫోన్ చేయించి అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తుంది. దీంతో అధికారులు చేసేదేమి లేక ఉసూరుమంటూ అక్కడి నుంచి వెనుదిరిగినట్లు సమాచారం. దీంతో ఇక్కడ జరిగే అక్రమనిర్మాణాలన్ని అధికారపార్టీ నేతల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు తేలిపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. సాధారణ ప్రజలను ముప్పుతిప్పలు పెట్టే అధికారులు.. అధికారపార్టీ నేతలకు దాసోహమవడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు తమపని తాము చేస్తేనే బాగుంటుందని సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

చెట్ల కొమ్మలు తొలగించండి సారూ..

అల్లాపూర్, నవంబర్ 27: విద్యుత్ హైటెన్షన్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించటం విద్యుత్ శాఖ అధికారులు తరుచూ చేపడుతుంటారు. అంతే కాకుండా అకాల వర్షాలు కురిసినప్పుడు ఈదురు గాలులకు పడిపోయిన చెట్లను పూర్తిగా తొలగించటం జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ సిబ్బంది చేపడుతుంటారు. అయితే మోతీనగర్ పరిధి బాలాజీస్వర్ణపురికాలనీలో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయని చెట్ల కొమ్మలను తొలగించారు. నెలలు గడుస్తున్నా సిబ్బంది వాటిని తరలించలేదు. దీంతో పాదచారులు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బదిగా మారింది. రోడ్లపై అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై పడిఉన్న చెట్ల కొమ్మలను తొలగంచాలని స్థానికులు కోరుతున్నారు.

రాజ్యాంగంపై అవగాహన పెరగాలి

జగద్గిరిగుట్ట, నవంబర్ 27: ప్రతిఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని పలువురు నేతలు కోరారు. రంగారెడ్డినగర్ డివిజన్ నందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం రాజ్యాంగ దినోత్సవం జరిపారు. హక్కులతోపాటు విధులు తెలుసుకుంటే రాజకీయ పరిణతి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివేకానంద యువజనసంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్, సురేశ్, తిమ్మయ్య, గణేశ్, సాయికిరణ్, నాగరాజు, ఆనంద్, శేఖర్ పాల్గొన్నారు.

నందానగర్‌లో రాజ్యాంగ దినోత్సవంలో నేతలు

PUBLIC NOTICE

It is hereby informed to the General public that my client Sri. Venaram Choudhary S/o. Gessaram Choudhary entered into an Agrement of sale in respect All that the part of House No. 7-4-171, incellar Floor and Ground floor, on plot No. S4 and 6, in survey No. 35, admeasuring 66.0 Sq. yards or 55.17 Sq. Mtrs (out of 734 Sq. Yards) situated at Ferozguda village, Balangar Mandal, medchal - Malkajgiri District, Talangana State with Sri. K. Satish Kumar S/o K. Shankaraiah and paid substantial amount as advcance sale consideration, if any person or persons or persons having any claim, interest or any right in respect of above said property are hereby requested to make known to the same in writing to the under singed with documentary evidence in support there of with in 7 days from the date of publication here of, failing which such claims/orbjections, if any shall be considered as waived and or discharged forever. **SCHEDULE OF PROPERTY:** All that the part of House No. 7-4-171, incellar Floor and Ground Floor, on plot No. S4 and 6, in survey No. 35, admeasuring 66.0Sq.yards or 55.17 Sq. mtrs (out of 734 Sq. Yards) situated at Ferozguda village, Balangar, Mandal, Medchal - Malkajigiri District, Telangana State and bounded by. North: Part of House No. 7-4-171 belongs to K. Suresh Kumar, Sourth: House No. 7-4-171/4, on Plot No.7, East: House No. 7-4-170, on plot No.5, belongs to Ibrahim Alik Khan and graveyard., West: 20' wide Road.

M/s J. Rama Krishna, A. Hussain,
Advocates, H.No. 48-19, Rami Reddy Nagar, Quthbullapur Municipal circle, ad Mandal, GHMC. R.R. District. Ph: 9440168144